... weekly in Andhra Desa, The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కను

1-3174 GOLAKONDA PATRIKA HYDERABA

సంపుటము ౫ } ప్రమోదూత నామ సంవత్సర ఫాల్గుణ శు॥ ౧ బుధవారము 18-2-31 { సంచిక ౭౩

శ్రీ కృష్ణ దేవరాయలు

శ్రీయుత ఆర్. సుబ్బారావుగారు

ఎం. ఏ. ఎల్ టి

(గత సంచిక తరువాయి)

అష్టదిక్కు కవులు

(౧) మనుచరిత్ర వ్రాసిన ఆంధ్ర పితామహుడు అల్లసాని పెద్దన [illegible]

౨. పారిజాతాపహరణము రచించి రాయల కంకిత మిచ్చిన నంది తిమ్మన్న.

౩. రామాభ్యుదయము [illegible] రచించిన అయ్యలరాజు రామభద్రుడు.

౪. కాళహస్తి మాహాత్మ్యమును రచించిన ధూర్జటి. [illegible] ధూర్జటి పల్కుల కేల గల్గెనో [illegible] రాయలు అడిగెను.

౫. పాండురంగ [illegible] రచించిన [illegible]

౬. [illegible] రాఘవ పాండవీయము, [illegible] రచించిన [illegible] సూరన్న

వసుచరిత్ర, హరిశ్చంద్ర నలోపాఖ్యానము [illegible] రచించిన రామరాజ భూషణుడు

[illegible] మాహాత్మ్యమును రచించిన తెనాలి రామ

[illegible]

[illegible]

సంగీతాదరణ

[illegible] సంగీత [illegible] వీరి యాస్థానమందు [illegible] సంగీత [illegible]

ను, సంస్కృత గ్రంథకర్తయును సంగీత విద్యాధురంధరుడును [illegible]

శిల్ప కళాభివృద్ధి

ఇతని కాలమున శిల్ప కళాభివృద్ధి [illegible] కృష్ణస్వామి [illegible] (౧౫౧౩) [illegible] (౧౫౨౧) [illegible] శిల్పకళా [illegible] ప్రదర్శనము [illegible]

మతము

[illegible]

౧. హంపీక్షేత్ర [illegible] గోపురములు [illegible] కట్టించినారు. [illegible]

౨. [illegible] ప్రాకారము [illegible]

౩. శ్రీ [illegible] గోపురము కట్టించెను.

౪. శ్రీ [illegible] మంటపములు కట్టించెను.

౫. [illegible]

౬. [illegible]

[illegible] చెప్పగలము.

ఇతర గుణములు

[illegible] శ్రీ [illegible] కృష్ణదేవరాయలు [illegible]

మరణము దశ

[illegible]

ఉపసంహారము

[illegible] కృష్ణదేవరాయలు [illegible] చేయుచుండెను.

శ్రీమతి సరోజినీదేవిగారి యాగమనము

హైదరాబాదు ప్రజల యుత్సాహము

ఈరోజు ఉదయము ౧౦_౩౦ గంటలకు శ్రీమతి సరోజినీదేవిగారు సికిందరాబాదు నుస్మా ను ప్యాసింజరుద్వార విచ్చేసిరి. వీరిని దర్శించుటకు సుమారు ౨౦౦ మంది స్టేషనునకు వచ్చిరి. ఉదయము ౮-౧౫ గంటలకు రావలసిన నుస్మాను ప్యాసింజరు మధ్య ఇంజను చెడి పోవుటచే రెండు గంట లాలస్య మగుటచే ౧౦-౩౦ గంటలవరకు వచ్చెను. రైలువచ్చుట తోడనే ప్రజలు వీరున్న బండివద్దికేగి మహాత్మాగాంధీకి జై, సరోజిని దేవికి జై మొదలగు సంతోష ధ్వనులొనరించిరి. వీరికి స్వాగత మొసగుటకు ధర్మవీర వామన్ నాయకు గారు, శ్రీమతి పద్మజా నాయుడు గారును, వారి సోదరీ మణియు మౌల్వీహసనోద్దీన్ సా॥ బి. ఏ. ఎల్. ఎల్. బి. మొదలగువార లుండిరి. సరోజినీ దేవిగారు ప్రజలకు దర్శన మొసగుటకు గాను బండి ద్వారమునొద్దకువచ్చి నిలువబడిరి. వీరికి పుష్ప హారము వేయబడెను.

అనుపిమ్మట అదే రైలులో వామన్ నాయకు, పద్మజానాయుడు ప్రభృతులతో కాచీగూడెం స్టేషనునకు వచ్చిరి. కాచీగూడెము స్టేషనులో సుమారెండుదిన్నర గంటలనుండియే ప్రజలుగుమి గూడి యుండిరి. కాచీగూడెము స్టేషనుకు రైలు బండి ౧౦-౧౫ గంటలకు వచ్చెను. వీరికిస్వాగత మొసగుటకు మేజరు ఎ. జి. నాయుడు గారు, డాక్టరు లతీపుసయ్యదు సా॥ శ్రీనివాసరావు శర్మ గారు బారిష్టరు, మౌల్వీ ఫజలుర్రహమాన్ సా॥ మొదలగు వారలు వచ్చి యుండిరి. స్టేషనులో సుమారు ౩౦౦ గుర్రపుసేనికులుండిరి. వీరిలో చాల వరకు విద్యార్థులే యుండిరి. శ్రీమతిగారు ప్లాటు ఫారమున కాలిడినది మొదలు స్టేషన్ బయటికి వచ్చి మోటారు కారులో నెక్కు వరకును స్టేష నంతయు జయజయ ధ్వనులచే ప్రతి ధ్వనించు చుండెను. వీరుతమ స్మృతికా రత్నములతో సహా స్వర్ణ కుటీరము (Golden Threshold) నకు సుమారు ౧౧-౩౦ గంటలకు వచ్చిరి.

(స్వప్రత్యేక ప్రతినిధి)

సత్తైనపల్లి

(స్వకీయ విలేఖరి)

మోతీలాలు గారి మరణము

శ్రీ పండిత మోతీలాలు నెహ్రూగారి మరణవార్త గత శుక్రవారము నాటి సాయంత్రమునకే తెలిసెను. మునసాబు వారి గౌరవార్థము కొన్ని సాకొనములను కొలది కాలము మూసివేసి తమ హృదయపూర్వకమగు సానుభూతి వెలిబుచ్చిరి. వారి మరణవార్త వినినంతనే గ్రామమునందంతటను అమిత వైరాగ్యము నిరశమాయెను.

మంథన

కాలస్థితి

ఎండలు తీవ్రముగా గాయుచున్నవి. చలి తగ్గినది.

శ్రీ బాల సరస్వతీ నిలయము

ఈ నిలయమునకొఱకు నిర్మింపబడుచున్న భవన మింక ను పూర్తికాలేదు. పని చురుకుగా జరిగినచో నొక ౧౫ దినముల లోపలనే సిద్ధము కాగలదు. భవన నిర్మాణము వల్ల గలుగు తొందరచేత కాలోలు భవనము సరిగా తెరువ బడుట లేదు! యువకులచే నిర్వహింపబడు గ్రంథ నిలయమాలే సరిగా నడువనిచో నితరుల నడుటకు వీలెక్కడిది! కార్యనిర్వాహకులీ విషయమును గమనింతురు గాక!

శ్రీ ఉస్మానియా తెనుగు గ్రంథాలయము

ఈ గ్రంథాలయము శ్రీ మోతీరాం రాజేశ్వరరావు గారు ఇటీలు మున్నగు ప్రముఖుల యాజమాన్యము క్రింద క్రొత్త మార్పేమియు లేక యథాస్థితిగా నడుచుచున్నది. పుస్తకముల కట్టలు కట్టింపబడుచున్నవి. ఇది కొంతయు మోదావహము.

రెండవ విల్లు

లక్ష్మీపుత్రులగు శ్రీ శ్రీ శ్రీ రాగము లక్ష్మీనారాయణగారు రెండవవిల్లు ఒకటి చేసి యుండిరని యు అందు మాతృభాష గ్రంథాలయమునకు రు ౧౦౦౦౦ దానమిచ్చి యున్నారనియు వదంతి. ఒకవేళ భగవత్కృపచే నది నిజమైన యెడల ఇనటి గ్రంథాలయమునకూడ చాల యున్నత స్థితికి రాగలదనుటలో సంశయము లేదు.

ప్లేగు రిపోర్టు

ఫర్వరి ౧౫వ తేదీన హైదరాబాదు నగరమునందు మొత్తము ౯ గురు వ్యాధిగ్రస్తులై ౬ గురు మరణించిరి. వ్యాధి ప్రారంభమైన నాటినుండి ౧౬౬౭ గురు వ్యాధిగ్రస్తులై ౧౧౨౫ గురు మరణించిరి. ౨౪౦ మంది స్వస్థతనందిరి. ౧౩౩౪ గురు హెల్తు క్యాంపులలో నున్నారు.

గాంధీ ఇర్విను సంప్రతింపు

సప్రూ ప్రభృతులు రాజప్రతినిధిగారితో కలసి భావిభారత రాజకీయ పరిస్థితులను దెల్పిరి.

మహాత్ముడు కెయిరాకు వెళ్లెదరు

ఫిబ్రవరి ౧౮ వ తేదినాడు పండిత జవాహర్లాలు నెహ్రూగారి యాజమాన్యమున కాంగ్రెసు కార్యనిర్వాహక సభసమావేశమై గాంధిగారి కోరికప్రకారము కాంగ్రెసువారి నిర్ణయమును కొన్ని దినములవరకాపు చేయుటకును ఉద్యమము యథాప్రకారము నడుపుటకును తీర్మానింపబడెను.

ట్రస్టీ నియామకము

స్వరాజ్యభవనము ట్రస్టీల వశమునందుంచుటకు తీర్మానింపబడెను.

రాజప్రతినిధికి లేఖ

మహాత్మాగాంధీగారు రఫీ అహమదు కిద్వాయి సా॥ ద్వారా రాజప్రతినిధిగారికొక లేఖ వ్రాసిరి. అందులకు రాజప్రతినిధిగారు గాంధిగారిని తమతో కలియుటకు తంతి నంపిరి. అందుపై మహాత్ముడు ౧౬ వ తేదినాటి సాయంత్రము అలహాబాదునుండి ఢిల్లీకి వెడలిరి. అలహాబాదు స్టేషనులో పండిత జవహర్లాలు ప్రభృతులు వీరిని సాగనంపిరి. వీరితో మహాదేవ దేశాయి మీరాబాయిగారలు గలరు.

సప్రూ ప్రభృతుల సంప్రదింపు

౧౬ వ తేదినాడు [illegible] రాజప్రతినిధిగారితో సప్రూగారును శాస్త్రిగారును సంప్రతించిరి. వీరు ఇర్విను ప్రభువుతో భావిభారత రాజకీయ పరిస్థితులనుగూర్చి ముచ్చటించిరి.

రాజగోపాలాచార్యులుగారు

వీరు ఢిల్లీకి వెడలిరి. వీరు కార్యనిర్వాహక సభలో పాల్గొని మార్చి మొదటివారములో మదరాసునకు వెడలెదరు

మహాత్ముని కెయిరాప్రయాణము

సమాధానము కుదురుట కాధారము లేదనియు తాము సాధ్యమైనంత త్వరలో కెయిరాకు వచ్చెదమనియు శాసనోల్లంఘనము వలన వ్యవసాయదారులకు వాటిల్లిన నష్టపరిహారమువిధిగా చేయబడుననియు కెయిరా మండల కాంగ్రెసు సంఘములో చేరిన యొకనికి గాంధి మహాత్ముడు వ్రాసెను.

ఢిల్లీ చేరిరి

నిన్న గాంధీ మహాత్ముడు గాజియాబాదు స్టేషనులో (ఢిల్లీనుండి [illegible] మైళ్లు) దిగి అటనుండి ఢిల్లీకి మోటారుపైన పోవుటకు తలంచియుండెను. వీరు వచ్చెదరను వార్త ఇంతకుపూర్వమే తెలిసియుండుటచే ప్రజలు మహాత్ముని దర్శనార్థము గుమిగూడిరి. అందుచే వారు మోటారుపై నెక్కి కొంతదూరము పోయిరి. అటుపైన వారు [illegible] నానదయొద్దనున్న [illegible] సమయమున కొంతదూరము నడచిరి. పిమ్మట మోటారుపై నెక్కి డాక్టరు అన్సారి సా॥ గృహమునకు బోయిరి. రాజప్రతినిధితో సంప్రదింపు [illegible] నిర్ణయింపబడినది.

మదరాసు రెడ్డిజన సంఘము

సంఘాభివృద్ధికై యువకుల కర్తవ్యము

ఈ సంఘ పక్షమున మద్రాసునగరమునందలి పచ్చయప్ప కళాశాలలో ఫిబ్రవరి నెల మొదటి వారమున చెన్నపట్టణములోనున్న రెడ్డి విద్యార్థుల సభ జరిగెను. మునగాల రాజా గారధ్యక్షత వహించిరి. మైసూరు సహకార సంఘముల రిజిస్ట్రారులగు కె. ఎచ్. రామయ్య గారు బి. ఎ, బార్-ఎట్-లా ఉపన్యసించుచు ఈ సంఘము బీద రెడ్డి విద్యార్థులకు సహాయ వేతనము లొసగుటకుగాను ప్రతి సంవత్సరము ౫ వేల రూప్యము లొసగుచున్నదనియు ఇంతవరకీ సంఘము సుమారు ౭౦ వేల రూపాయలు సమకూర్చ గలిగెననియు సంఘ వ్యవహారములు నడుపుటకు తమ పూర్తికాలము వినియోగించు నిర్వాహకులు కావలయుననియు గ్రామములో రెడ్డి వారిస్థితి బాగుపరచుటకు యువకులు పూనుకొన వలయుననియు సంఘనిధికి ధనము సేకరించుటకు గాను హాస్టలు నిర్మించుటకుగాను సంఘపక్షమున జారీ చేయబడనున్న లాటరీ టిక్కెట్లు వేసవి శెలవు దినములలో విక్రయించవలయుననియు విద్యార్థులకు ప్రబోధించిరి. [illegible] రెడ్డిగారు పై విషయముల నామోదించిరి. అనంతరము కార్యదర్శులగు కె. కోటిరెడ్డిగారు హాస్టలు నిర్మాణమునకు సంబంధించిన స్కీమును వివరించుచు మద్రాసు అనంతపురము [illegible] పల్లిలో నుండు విద్యార్థులే కార్యమును నిర్వహించెదరని నమ్ముచున్నానని నుడివిరి. నాటి సభకు వచ్చిన విద్యార్థులు దీనికంగీకరించిరి.

అధ్యక్షులగు మునగాల రాజాగారు సంఘ వ్యవహారములు సంతృప్తికరముగ లేవనియు యువకులు సహకారమువలన తగు అభివృద్ధి కలుగుననియు స్వల్పవేతనముపై కనీసమొకటి రెండు సంవత్సరములు తమ పూర్తి కాలము సంఘ కార్యములకు వినియోగించునట్టి ఒకరు లేక ఇద్దరు యువకులు కావలసియున్నారనియు. అట్టివారు తమకేగాని లేక కార్యదర్శులగు కె. కోటి రెడ్డి గారికి వ్రాయవలయుననియు సూచించిరి అధ్యక్షులకును ఉపన్యాసకులకును. వందనములర్పించిన పిదప సభ ముగిసెను.

వెట్టిగూర్చి కొన్ని సందేహములు

[illegible] నుండి [illegible] ధరిసంఘ కార్యదర్శిగారికి దిగువ లేఖ పంపబడినది

అయ్యా?

తమ సంఘమునుంచి అచ్చుపడిన (వెట్టి-చాకిరి) [illegible] పుస్తకములో కలిగిన సందేహనివృత్తి కొరకు విన్నవించుకొను విజ్ఞాపన. బలోత్కారం, దాన్నమ, జరిచేతకొ, విపరీతకం మాముజారి వగైరాపనులు సర్కారీవి అన్నింటిని సర్కారు దస్తురు సంకల్పవగైరా సర్కారి వస్తువులు అన్నింటికి యీపనులు చేయుటకు మామూలుకు ప్రతిఫలము లేనిది పనిచేయు [illegible] అన్నందున బలాత్కారం భూమి ఆసాముల పైకి వగైరా [illegible] చేయుచున్నారు. ఆసాముల చేయవచ్చునా! కూడదా? ప్రతిఫలము లేకుండా చేయతగిన పనులు ఉన్నవా! లేవా! [illegible] మాముజారి వగైరా యొక్క రక్షణకాని (బలాత్కారము [illegible]) చేయవలెనా? వద్దా! గ్రామపు అక్కరలు అనగా ఏవి? ఏ సంబంధమైన పనులు ప్రతిఫలముగాకుండా చేయవలెను. ఏవి చేయకూడదు. ఈ పై విషయములనుగూర్చి [illegible] ప్రత్యుత్తరము దయచేయుమని ప్రార్థన.

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 శ్రీ॥ ఆర్. మూర్తి బ్రదర్స్ స్టాంపు వెండర్స్ & స్టాక్ పేపర్ గౌలిగూడ

2 నా॥ గౌరీశంకరవర్మ రెసిడెన్సీబజారు

టి ధర్మతీర్థాచార్యులుగారు భువనగిరి జిల్లా నల్లగొండ

REG No N 45
REG. No. M. 2185

గోలకొండపత్రిక
(సుల్తాను బజారు హైద్రాబాదు దక్కన్.)

సంవత్సరము చందా

	రు. ౭—౦—౦
అర్థ ,,	౩—౧౨—౦
విడి పత్రిక	౦—౦—౪

Printed and published by G. Ramakrishna Reddy at Golakonda Power Press, Hyderabad, Editor: K. Balakrishna Reddy